వైఎస్సార్ సీపీలో పలువురు నాయకులకు పదవులు

ఒంగోలు సిటీ:

వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ ప్రకాశం జిల్లా అనుబంధ విభాగాల కమిటీలలో ఒంగోలుకు చెందిన పలువురు నాయకులను వివిధ హోదాల్లో నియమించారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. జిల్లా యూత్ వింగ్ కమిటీలో జనరల్ సెక్రటరీగా సన్నీ మంజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముప్పవరపు వాసు, సురేష్ బల్లిని నియమించారు. జిల్లా మహిళా విభాగం కమిటీలో సెక్రటరీగా టి.మాధవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి.రవణమ్మ, జక్కుల సుజాతను నియమించారు. జిల్లా రైతు విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా తాత నాంచార్లు, ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నల్లమలపు లక్ష్మారెడ్డిని నియమించారు. జిల్లా బీసీ సెల్ కమిటీలో జనరల్ సెక్రటరీగా ఫణిదపు సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పందటి శ్రీనివాసులు, నిడమానూరి రమేష్‌ను నియమించారు. జిల్లా అంగన్‌వాడీ వింగ్ కమిటీలో జనరల్ సెక్రటరీగా ముడుసు సంధ్యారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సొంతం లక్ష్మీకాంతం, పునుగోటి రాజేశ్వరిని నియమించారు. జిల్లా ఎస్సీ సెల్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా యరజర్ల రమేష్‌బాబు, కార్యదర్శిగా గురవయ్య (మధు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చిట్టిబాబు, దొనకొండ యోహాన్‌ను నియమించారు. జిల్లా ఎస్టీ సెల్ కమిటీలో జనరల్ సెక్రటరీగా శ్రీరామ్ ప్రశాంత్, సెక్రటరీగా దేవరకొండ నవీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శ్రీరామ వంశీకృష్ణ, మేకల ప్రతాప్‌ను నియమించారు. జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీలో కార్యదర్శిగా తన్నేరు సాయికృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కాశిరెడ్డి శివారెడ్డి, కొప్పులు వెంకటేష్‌ను నియమించారు. జిల్లా మైనారిటీ సెల్ కమిటీలో జనరల్ సెక్రటరీగా కరీముల్లా, సెక్రటరీగా షేక్ మున్వర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లెన్యతుల్లా, షేక్ ముసన్‌ను నియమించారు. జిల్లా బూత్ కమిటీస్ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా కె.ఆదిశేషయ్య, సెక్రటరీగా సీహెచ్ అజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వెంకటేశ్వరరెడ్డి, ఎస్కే జిలానీని నియమించారు. జిల్లా కల్చరల్ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా తాతా నరసింహగౌడ్, సెక్రటరీగా కుట్టుబోయిన సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబరుగా ఫణీంద్రకుమార్‌ను నియమించారు. జిల్లా దివ్యాంగుల విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా రుద్రపాటి ఎలీషాను నియమించారు. జిల్లా డాక్టర్స్ వింగ్ కమిటీలో సెక్రటరీగా మురళీకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సునీల్‌కుమార్‌రెడ్డి, రామలింగేశ్వరరావును నియమించారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా తాతపూడి కరుణాకర్, సెక్రటరీగా బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కామిరెడ్డి కేశవరెడ్డి, లేఖల మోహన్‌రెడ్డిని నియమించారు. జిల్లా ఐటీ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా మల్లెల భాస్కర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దేవరకొండ నవీన్, ముత్యాల సాయివెంకట శివను నియమించారు. జిల్లా లీగల్ సెల్ కమిటీలో జనరల్ సెక్రటరీగా కె.కోటేష్‌బాబు, సెక్రటరీగా పెల్లూరి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి.వి.రాఘవరావు, కె.సూర్యవంశీని నియమించారు. జిల్లా మున్సిపల్ వింగ్ కమిటీలో జనరల్ సెక్రటరీగా గుండవరపు ప్రవీణ్, సెక్రటరీగా పండిపట్ల మురళీమోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వెన్నపూస కుమారి, శ్యామ్‌సాగర్‌ను నియమించారు. జిల్లా పంచాయతీరాజ్ వింగ్ కమిటీలో జనరల్ సెక్రటరీగా నాయుడు శ్రీరాములు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.ఆనందరావు, గాలి ముసలారెడ్డిని నియమించారు. జిల్లా పబ్లిసిటీ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ జిలానీబాషా, సెక్రటరీగా ఖాయంబాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కొండపూడి దుర్గామహేష్, బెల్లం నవీన్‌ను నియమించారు. జిల్లా ఆర్టీఐ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్ సామంతుల వీరారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సనివిని వెంకటరెడ్డి, తుల్లూరి వెంకటనారాయణను నియమించారు. జిల్లా సోషల్ మీడియా వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా తోటపల్లి రవి, సెక్రటరీగా స్వర్ణ సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చక్రఫణి, గల్లా శ్రీరాములును నియమించారు. జిల్లా వాణిజ్య విభాగం కమిటీలో సెక్రటరీగా కుట్టుబోయిన సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబరుగా పెరకం సుబ్బారావును నియమించారు. జిల్లా వలంటీర్స్ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా పందిటీ కాశీరావు (జేమ్స్), సెక్రటరీగా మిరియం వెంకటేశ్వర్లును నియమించారు. జిల్లా వీవర్స్ వింగ్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా ఎనగల చక్రఫణి, సెక్రటరీగా బండారు ఏడుకొండలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బండారు మాధవరావు, మీసాల రామకృష్ణను నియమించారు. జిల్లా వైఎస్సార్ టీయూసీ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా కోటి యాదవ్, సెక్రటరీగా పల్నాటి ఈశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ జానీ, పెద్దబోయిన శ్రీనివాసులరెడ్డిని నియమించారు.

ఎస్ఎన్ పాడు నియోజకవర్గ నాయకులకు పదవులు...

చీమకుర్తి: సంతనూతలపాడు నియోజకవర్గంలోని పలువురు నాయకులను వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాలలో నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. జిల్లా యూత్ కమిటీ జనరల్ సెక్రటరీగా కనకాల సురేష్, సెక్రటరీలుగా కాకర్ల వెంకటేష్, గాండ్ల శరత్‌ను నియమించారు. మహిళా విభాగం జిల్లా జనరల్ సెక్రటరీలుగా మేరుగు పద్మ, బడే విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.రమ, బాపతు రమణమ్మను నియమించారు. జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రటరీగా గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సెక్రటరీలుగా ఇనగంటి రమణారెడ్డి, పల్లకి సత్యనారాయణరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బొర్రా శ్రీనివాసరావును నియమించారు. బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా తెల్లమేకల గాంధీ, సెక్రటరీగా సోమా శేషాద్రి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.రాఘవ, పొదిలి కాశీని నియమించారు. అంగన్‌వాడీ విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సీహెచ్ జయమ్మ, జిల్లా సెక్రటరీలుగా ఎస్కే ఫాతిమా, మస్తానమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా టీ నీలిమను నియమించారు. ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా పకీరు వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా చాట్ల శామ్యూల్, పీ రామారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డొక్కా సింగయ్య, వంజా సుబ్బారావును నియమించారు. ఎస్టీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా జగన్నాథం రామచంద్ర, సెక్రటరీగా దేవరకొండ రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పొట్టి అనూరాధ, నంబూరి నాగయ్యను నియమించారు. స్టూడెంట్ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా దుంపా అజయ్‌రెడ్డి, సెక్రటరీగా లింగారెడ్డి సాయిచరణ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వెలుగు హరీష్, ఏవీవీ నాగరాజు, మైనారిటీసెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఎస్కే మీరావలి, సెక్రటరీగా ఎస్కే సుభానీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్కే జాహార్ సాహెబ్, ఎస్కే రహీమ్, జిల్లా బూత్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సానికొమ్ము సుబ్బారెడ్డి, సెక్రటరీగా రామస్వామిని నియమించారు. క్రిస్టియన్ మైనారిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎరిచర్ల సుబ్బారావు, సెక్రటరీగా రావూరి గంటసాల, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బత్తుల సుబ్బారావు, గంజి నరశింహారావు, కల్చరల్ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా కుండా లింగేష్, సెక్రటరీగా తాతా అనూరాధ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఫణీంద్రకుమార్, వేమవరపు యోహాన్, దివ్యాంగుల విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పాశం రాము, సెక్రటరీగా కుంభా శ్రీనివాసరావు, డాక్టర్స్ విభాగం జిల్లా సెక్రటరీగా ఏ ఆచారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పమిడి కృష్ణ, వెనిగండ్ల విజయ్, ఎంప్లాయీస్, పెన్షనర్స్ జిల్లా సెక్రటరీగా మొగిలిచర్ల సుబ్బారావు, గ్రీవెన్స్ సెల్ జిల్లా సెక్రటరీగా బీ వరప్రసాదరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తిప్పారెడ్డి కోటిరెడ్డి, గోరంట్ల అంజయ్య, జిల్లా ఇంటలెక్చువల్స్ ఫోరం వైస్ ప్రెసిడెంట్‌గా యూ శ్రీనివాసప్రసాద్, జనరల్ సెక్రటరీగా టీ కిషోర్, సెక్రటరీగా ఎల్.రామకృష్ణారెడ్డి, ఐటీ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఐవీ కృష్ణారెడ్డి, సెక్రటరీగా బీ వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా బుర్రి అమర్‌నాథ్, సెక్రటరీగా పల్లకి పద్మావతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జీ నాగరాజును నియమించారు. మున్సిపల్ వింగ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.వెంకటేశ్వరరెడ్డి, జనరల్ సెక్రటరీగా పత్తి కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కందుల రామిరెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా కూరాకుల రాఘవరెడ్డి, సెక్రటరీగా మంచికంటి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జీ అశోక్, బీ గంగరాజు, పబ్లిసిటీ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఎం.తిరుపతిరావు, సెక్రటరీగా టీ విష్ణు, కే సంధ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బీ జయరావు, ఆర్‌టీఐ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా కనకాల సురేష్, సెక్రటరీగా సూది సునీల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పీ నాగేశ్వరరావు, ఏ సాంబశివరావు, సోషల్ మీడియా జిల్లా జనరల్ సెక్రటరీగా యూ.విజయ్‌కుమార్, సెక్రటరీలుగా కే మణికంఠ, పాకనాటి వెంకటరెడ్డి, జక్కుల చంద్రశేఖర్, పీ కరీముల్లా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వీ కృష్ణారెడ్డి, అట్టూరి సురేష్‌ను నియమించారు. వాణిజ్య విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా సానికొమ్ము కాశిరెడ్డి, సెక్రటరీగా పీ అంజిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వై.నాగరాజు, వలంటీర్స్ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా పీ.వజ్రంబాబు, సెక్రటరీగా టీ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మల్లెల జాన్సన్, వీ శ్రీనివాసరావు, వీవర్స్ జిల్లా జనరల్ సెక్రటరీగా అవ్వారు ఆదినారాయణ, సెక్రటరీగా కే.శౌలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కాసుల యానాదిశెట్టి, శీలం రాజు, వైఎస్సార్ టీయూసీ జిల్లా జనరల్ సెక్రటరీగా దండు కోటయ్య, సెక్రటరీలుగా యూ.విష్ణువర్ధన్‌రాజు, టీ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వీ హనుమంతరావును నియమించారు.

వైఎస్సార్ సీపీ నాయకునికి సన్మానం



శివరామ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న సుబ్బారావు

ఒంగోలు సిటీ: స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ కడప జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నేట్లపల్లి శివరామ్ యాదవ్‌ను ఆదివారం ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈదా వెంకటరెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, బొడ్డు వేణు యాదవ్, వీరయ్య పాల్గొన్నారు.

21న నాగులుప్పలపాడు మండల పరిషత్ సమావేశం

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 21వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తేళ్ల రవి కుమార్ తెలిపారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా కొంజేటి

నాగులుప్పలపాడు: ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన కొంజేటి వెంకట సురేష్‌బాబు నియమితులయ్యారు. ఆదివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సురేష్‌బాబు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.

ప్రైవేటుపరం చేస్తే ఊరుకోం..

- మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి
- పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య, పేద రోగులకు ఉచిత వైద్యం అందించాలి
- వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు



ముప్పావారిపాలెంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సంతకాలు చేస్తున్న మహిళలు

చీమకుర్తి రూరల్: రాష్ట్రంలో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆనాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతి పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం అన్యాయమని వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని ముప్పావారిపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పమిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే పేదలకు వైద్య విద్య, ఉచిత వైద్యం దూరమవుతాయని తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలు ఉండగా, గత వైఎస్సార్ సీపీ పాలనలో మన రాష్ట్రానికి కొత్తగా 17 మెడికల్ కాలేజీలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకురావడం గర్వకారణమని అన్నారు. వాటిలో కొన్ని కాలేజీలు పలు దశలలో నిర్మాణంలో ఉండగా, 5 కాలేజీలను జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే పూర్తి కూడా చేశారని చెప్పారు. కానీ, కూటమి పాలనలో 17 మెడికల్ కాలేజీలనూ పీపీపీ విధానం పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తుండటం బాధాకరమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. అనంతరం గ్రామ ప్రజలచే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, గ్రామ అధ్యక్షుడు కుంచాల రాంబాబు, ఉపాధ్యక్షులు హరీస్, నరసింహారావు, యూత్ అధ్యక్షుడు మాధవరావు, మహిళా అధ్యక్షురాలు బ్యూలా, మాజీ సర్పంచ్ సింగయ్య, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్కా సుధాకర్, నెహెమ్యా, రైతు అధ్యక్షుడు సురేష్, లక్ష్మణ్, పున్నారావు, రాఘవరావు పాల్గొన్నారు.

బీసీలు చైతన్యవంతులు కావాలి

- వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు పిలుపు



గమళ్లపాలెంలో బీసీలతో మాట్లాడుతున్న బొట్ల సుబ్బారావు, తాతా నరసింహగౌడ్

కొత్తపట్నం: బీసీలంతా అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు పిలుపునిచ్చారు. మండలంలో బీసీలు అధికంగా ఉన్న గ్రామాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు తాత నరసింహతో కలిసి ఆదివారం సుబ్బారావు పర్యటించారు. పిన్నింటివారిపాలెం, పాదర్తి, గమళ్లపాలెం గ్రామాల్లో ఉన్న బీసీ కులస్తులను కలుసుకుని వివిధ రకాల విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవిబాబు నేతృత్వంలో బీసీ కులస్తులను కలుస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలేదని దుయ్యబట్టారు. తాతా నరసింహ గౌడ్ మాట్లాడుతూ కూటమి నాయకులు బీసీ కులస్తులను, కులవృత్తులను మీడియాలో తిట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. స్థానిక ఎన్నికలలో బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు లబ్ధిదారులను గుర్తించి వారికి రుణాలివ్వడంలో విఫలం చెందారని విమర్శించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలంతా ఐక్యంగా పోరాటం చేయడానికి కదిలిరావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నాయకులు కొక్కిలగడ్డ పాలచంద్రరావు, తుళ్లూరి వెంకటనారాయణ, జిలానీ బాషా, ఉప్పలపాటి వేణు, వీసం బాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు తాతా నాంచార్లు, తాతా శ్రీనివాసరావు, గుండమాల నాయకులు సింగోతు మల్లికార్జున, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.